# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 15.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## జోగినపల్లి శ్రీనివాస్ రావుకు నివాళులు అర్పించిన కేసీఆర్



అనారోగ్యంతో మరణించిన తన బావమరిది జోగినపల్లి శ్రీనివాస్ రావు పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. ఎర్రవల్లి నుంచి నేరుగా సుచిత్రలోని శ్రీనివాస్ రావు నివాసానికి చేరుకున్న కేసీఆర్ నివాళులు అర్పించిన అనంతరం శోకతప్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన, గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.

# ఎల్‌నినో..ఎల్లంపల్లి..
# మధ్యలో చేతబడి

## మంత్రాలకు చింతకాయలు రాలుతాయా?



- సీఎం నోటినుంచే చేతబడుల మాటలా
- రేవంత్ సార్... ఇవేం రాతియుగపు ముచ్చట్లు
- మంత్రాలకు వానలు ఆగుతాయా?



సందర్భం...10లో..

- **ఎల్‌నినో** ప్రపంచ వాతావరణ సమస్య
- **చేతబడులతో** వానలు కురవడాలు,అడ్డుకోవడాలు ఏంది?

**ఎల్‌నినో** వచ్చింది.. మొత్తం ఎక్కడికక్కడ ఎండిపోతుందని అన్నారు. కానీ, ఎల్‌నినో వచ్చిన సమయంలోనే ఎల్లంపల్లి నిండింది. హైదరాబాద్‌కి తాగునీటి సమస్య లేకుండా దేవుడే వానలు కురిపించాడు. కొంతమంది మాత్రం కర్ణాటక, తమిళ నాడు పోయి 'కరువు రావాలె.. జనాలు చచ్చిపోవాలే.. ఈ ప్రభుత్వం బద్నాం కావాలి' అని అఘోరా పూజలు చేశారు. అట్లాంటి దుర్మార్గులు ఎంత ఘోరంగా అఘోరా పూజలు చేసినా దేవుడు వాళ్ల దిక్కు లేడు. దేవుడు మన దిక్కే ఉన్నాడు. పదేళ్లు అధికారంలో ఉండి పక్క రాష్ట్రాలకు పోయి చేతబడి చేస్తారా? ఆ చేతబడి తిరగబడితే ఏమైతదో తెలుసు.బుద్ధి సక్కగా లేకపోతే చేతబడి కూడా తిరగబడ తది. ఫార్మ్ హౌస్‌లో నుంచి బయటికి వెళ్లకుండా అయితది.తిరగబడి మిమ్మల్నే అష్ట దిగ్బంధం చేస్తది' ..ఈ మాటలు అన్నది ఎవరో అనామకులు కాదు. సాక్షాత్తు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఇవి.గురువారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి జాలువారిన విమర్శలు ఇవి.గత కొద్ది రోజులుగా మునుపెన్నడూ వినని విమర్శలను మనం బాధ్యతకల ప్రజాప్రతి నిధుల నుంచి వింటున్నాం. రాష్ట్రంలో వర్షాలు పడొద్దని, కరువు కాటకాలతో జనం ఆగం కావాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కర్నాటక, తమిళనాడుల్లో అఘోరాల చేత పూజలు చేయించారని కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్సీ అద్దంకి దయా కర్, సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.వీరు చేసిన వ్యాఖ్యలపై న సర్వత్రా విస్మయం వ్యక్తమయింది.ఈ వ్యాఖ్యలకు కొనసాగింపుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కూడా హరీశ్ రావు పైన ఇవే విమర్శలు చేయడం మరింత కలకలం రేపాయి.ఓ పక్క శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతుంటే అధికార పక్షంలో ఉన్న బాధ్యతకల నేతల నుంచి ఇలాంటి మూఢ నమ్మకాలను విశ్వసించే తరహా వ్యాఖ్యలు రావడంపైన సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

## డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0
### నిర్వహణకు కేబినెట్ నిర్ణయం



**హైదరాబాద్, ఆగస్టు 14 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి మండలి పలు నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనుంది.ఈ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసు కుంది. ఈ సారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని మంత్రులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

## జనగణన-2027పై కేంద్రం కీలక నోటిఫికేషన్..
### తొలిసారిగా సమగ్ర కుల గణన

9లో..




## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాటారం నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు



వాస్తవం : కాటారం

కాటారం మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తెప్పల దేవేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.మండల అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు దేవేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాటారం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.మంత్రి శ్రీధర్‌బాబు దేవేందర్‌రెడ్డిని అభినందించి, మండలంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు.ఈ భేటీలో మహాదేవ్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం అశోక్, మహాముత్తారం మండల అధ్యక్షుడు జాడి రాజయ్య, మల్హర్‌రావు మండల అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్, పలిమెల మండల అధ్యక్షుడు దండేరా రాజేందర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూరు నియోజక వర్గం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్నీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతే లక్ష్మి,గోపాల్,ఉ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ వాది పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా వేముల బాలస్వామి



వాస్తవం : మేడిపల్లి

తెలంగాణ బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ఆఫీసులో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ చేతులమీదుగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా వేముల బాలస్వామి కి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జిగా నియమించినందుకు పార్టీ బలోపేతమే చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క పార్టీ కార్యకర్తలను కలుపుకొని పోయి వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో మల్కాజిగిరి పార్లమెంటులో బహుజన సమాజ్వాది పార్టీ జెండా ఎగరవేసే విధంగా పనిచేస్తానని అన్నారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులుకి చీఫ్ కోఆర్డినేటర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సహకార సంఘాలు కృషి చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



వాస్తవం : బెజ్జంకి

రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సహకార సంఘాలు కృషి చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సూచించారు.శుక్రవారం బెజ్జంకి ప్రాథమిక సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘాల పాలకవర్గాల పరమావధి కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. చైర్మన్ గా ఒగ్గు దామోదర్, డైరెక్టర్లుగా చెట్టి రాజు, నూనె రాజేందర్, కట్ట స్వరూప, అడుకని నర్సింగరావు, గంగాధర రామచంద్రం,కెడిక అపర్ణ, బైర రాజేందర్, తుమ్మ సుధాకర్ రెడ్డి, మాషం శంకర్, లింగాల రామవ్వ, కొమ్మెర తిరుపతి, కుక్కల రాములు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన సేవలు, సహకారం సకాలంలో అందేలా పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకార సంఘాలు మరింతగా దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు రైతు సేవలో తరించాలని, సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన హితవు పలికారు.విధేయతకే పెద్దపీట....కాంగ్రెస్ పార్టీలో విధేయత, నిబద్ధతతో పనిచేసిన వారికే పదవులు దక్కుతున్నాయని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇందుకు ఒగ్గు దామోదర్ నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ముడుపులు తీసుకుని నామినేటెడ్ పదవులు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. డబ్బుతో పదవులు దక్కించుకోవచ్చనే భ్రమలు వీడి పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, అప్పుడే అధిష్టానం గుర్తించి పదవులు కట్టబెడుతుందన్నారు. పార్టీలో ఉంటూనే వెనకాల గోతులు తీసే వారిపట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# ఎస్టిపిపి నుండి ముగ్గురు ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

### 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సన్మానం




వాస్తవం : జైపూర్

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్టిపిపి ఏరియా నుండి ముగ్గురు ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారు.ఇందులో భాగంగా మెరుగు రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ను ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక చేశారు. ఆయన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరగబోయే సెంట్రల్ ఫంక్షన్‌లో సింగరేణి సిఎండి డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ చేతుల మీదుగా సన్మానం అందుకోనున్నారు. అదేవిధంగా ఎస్టిపిపి నందు జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో లక్కోజు బాలసుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ మరియు అడ్డూరి కిరణ్ కుమార్, వార్డ్ అసిస్టెంట్ ను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. వీరిని ఎస్టిపిపిలో జరిగే వేడుకలో ఘనంగా సన్మానించనున్నారు.ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని ఎస్టిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎంలు ఎం. నరసింహ రావు, కే.సూర్యనారాయణ రాజు అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు కూడా ఉత్తమ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి వారి కృషిని కొనియాడారు.

# కాటారంలో ఘనంగా త్రివర్ణ పతాక ర్యాలీ



వాస్తవం : కాటారం

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కాటారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 60 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీలో దాదాపు 1,000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధాన వీధుల మీదుగా సాగిన ర్యాలీలో విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, చల్ల నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ జెండా దేశ సార్వభౌమత్వం, ఐక్యత, త్యాగాలకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# విద్యార్థులపై భారం పడకుండా నోట్ బుక్స్ పంపిణీ

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, చిట్టిబాబు

వాస్తవం : అందోల్

పేద విద్యార్థులకు భారం పడకుండా ఉండేందుకు నోట్స్ బుక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణ రెడ్డి వైస్ చైర్మన్ చిట్టిబాబు లుఅన్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్నటు వంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మా గౌరవ ఆందోల్ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోటు బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా పేద బడుగు బలహీనవర్గాల కు సంబంధించి విద్యార్థిని విద్యార్థుల పైన భారం పడకుండా వాళ్లకు ఆర్థికంగా ఆదుకోవడానికి ఈ పథకాన్ని చేపట్టడం జరిగిం దన్నారు . ఈరోజు ఈ



కార్యక్రమంలో ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టీ బాబు) అలాగే వార్డు కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్ అలాగే జూనియర్ కళాశాల కు సంబంధించి లెక్చరర్స్ విట్టల్ సార్, శ్రీనివాస్ సార్ , బాలాజీ సార్ , ఇతర మేడమ్స్ లెక్చరర్లు మరియు 480 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అలాగే అన్ని సబ్జెక్టులకు సంబంధించి లెక్చరర్స్ ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# 1.39 లక్షల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు



వాస్తవం : భూపాలపల్లి


స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో 1,39,116 పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీలో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 15న మధ్యాహ్నం 2 గంటలకు ఐడీఓసీలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్ని మండలాల్లో పంపిణీ చేపట్టి లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్‌లో మండల స్థాయి ప్రజావాణి ప్రారంభం

## ప్రతి సోమవారం ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం

వాస్తవం : జైపూర్

మండలంలోని ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మరియు ఎంపీపీ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు స్థానిక జైపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్యుత్,సంక్షేమ శాఖలతో సహా మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు అందరూ ఒకే వేదికపై అందుబాటులో ఉంటారు. మండల స్థాయి శాఖాధికారులందరూ ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారు. మండల ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక మరియు పరిపాలనా పరమైన సమస్యలు, వినతులను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని అధికారులు తెలిపారు. జైపూర్ మండల పరిషత్ కార్యాల




యంలో ప్రజల ఫిర్యాదులు, సమస్యలు మరియు వినతులను వేగవంతంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు అధికారుల వద్దకు వెళ్లకుండా వారి వద్దకే పాలనను అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మరియు ఎంపీపీ కోరారు.

# బెజ్జంకిలో భారీ ర్యాలీ



వాస్తవం : బెజ్జంకి

మండల కేంద్రంలోని ఎడ్ల బండి చౌరస్తా నుండి అంబేద్కర్ ట్రాక్స్ మీదుగా సహకార సంఘం కార్యాలయానికి శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ తీశారు. బెజ్జంకి సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఎడ్ల బండి చౌరస్తాకు చేరుకోగానే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే సత్యనారాయణకు స్వాగతం పలికి ఒగ్గు డోలు నృత్యాలతో అట్టహాసంగా సహకార సంఘం కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం సహకార సంఘం నూతన చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం సజావుగా కొనసాగింది. ఈ భారీ ర్యాలీలో సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# చాక్పీస్‌పై జాతీయ పతాకం

## రజనీకాంత్ మైక్రో ఆర్ట్ ప్రతిభ

వాస్తవం : కాటారం

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటారం కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల చిత్రకళ ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ చాక్పీస్‌పై సూక్ష్మ జాతీయ పతాకాన్ని రూపొందించారు. 2.6 సెంటీమీటర్ల ఎత్తు, ఒక సెంటీమీటర్ వెడల్పుతో జాతీయ పతాకాన్ని సుమారు మూడు గంటలపాటు శ్రమించి తయారు చేశారు. అదేవిధంగా 6 మిల్లీమీటర్ల ఎత్తు, 4 మిల్లీమీటర్ల వెడల్పుతో 'హ్యాపీ ఇండిపెండెన్స్ డే' అక్షరాలను సుమారు గంటపాటు చెక్కారు. 1.5 సెంటీమీటర్ల ఎత్తుతో నాలుగు జాతీయ పతాకాలతో పాటు 'ఐ లవ్ ఇండియా' అక్షరాలను గుండు పిన్ను సాయంతో స్కల్ప్చరింగ్ ఆర్ట్ ద్వారా సుమారు గంటన్నరపాటు శ్రమించి రూపొందించారు. ఈ సందర్భంగా ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ గతంలో నాలుగు మిల్లీమీటర్ల ఎత్తుతో ప్రపంచంలోనే అతి చిన్న జాతీయ పతాకాన్ని చెక్కి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో




చోటు సంపాదించారు. బియ్యపు గింజలపై భారత జాతీయ గీతం, 'జనగణమన', 'వందేమాతరం' అక్షరాలను రాసి పలు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకున్నారు.మైక్రో ఆర్ట్‌లో ప్రతిభ కనబరుస్తున్న రజనీకాంత్‌ను కళాశాల ప్రిన్సిపల్ సోమోజీ, వైస్ ప్రిన్సిపల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య అభినందించారు.

# హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



## చందుర్తి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన హమాలీ కార్మికులు

వాస్తవం: చందుర్తి

హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ హమాలీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో చందుర్తి తహసీల్దార్ భూపతి కి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెంగని రవి,లచ్చయ్య, లింగంపల్లి మల్లయ్య, పొంచెట్టి శ్రీనివాస్, గుడిసె నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి జయంతి

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు



వాస్తవం : జైపూర్

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అండాళ్ గోదాదేవి తిరునక్షత్రం సందర్భంగా జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో విశేష అలంకరణ చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అలంకరించిన అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అండాళ్ గోదాదేవి అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణమంతా భక్తి భావంతో నిండిపోయింది.

# బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టును పునరుద్ధరించాలి

## మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



వాస్తవం : అందోల్

అందోల్ నియోజకవర్గం జీవనాధారం కాబోయే బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టును పునరుద్ధరించాలని దాని ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం అందులోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నే డు సీఎం పర్యటన ఉన్నందున సీఎం పర్యటనలో ఎన్నో పెండింగ్ ప నులు పూర్తి అవుతాయని వందల కోట్ల నిధులు ఇస్తారని గతంలో మా సీఎం కేసీఆర్ ఉన్నప్పుడు ఇలాగే పర్యటిస్తే నియోజకవర్గల అభివృద్ధికి నిధులు కేటాయించే వారని ఇప్పుడు కూడా సీఎం వచ్చినప్పుడు నిధులు మంజూరు చేసి నియోజకవర్గ లుఅభివృద్ధి పరచాలని తెలిపారు. గతంలో సీఎం జహీరాబాద్ వచ్చినప్పుడు కూడా ఏమీ ఇవ్వలేకపోయారని ఇది రెండోసారి కూడా అభివృద్ధి చేయించాలని తెలిపారు. కాంగ్రెస్ పాలన వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఏమి అభివృద్ధి చెంద లేదని మేము చేసిన అభివృద్ధి కనిపిస్తుంది అన్నారు. మా హాయంలో మంజూరైన పనులను ప్రస్తుత మంత్రి కాకుండా చేశారని అడ్డుకున్నారని విమర్శించారు. మరి ఇప్పుడైనా అభివృద్ధి చేయొచ్చు కదా అని విమర్శించారు. నియోజకవర్గంలో ఒక్క రోడ్డు కూడా పూర్తి చేయలేదన్నారు ప్రస్తుతం ప్రజలు రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలుపుతున్నా రన్నరు . ఇక సింగూరును ఎండబెట్టారని విమర్శించారు. రివర్మెంట్ పనులని వేసవిలో చేయాల్సిన పనులను వర్షాకాలం చేస్తున్నారని విమర్శించారు. దీని ద్వారా ప్రాజెక్టు కింద రైతులు మరో సంవత్సరం నష్టపోవాల్సి వస్తుందని దుయ్యబట్టారు. హెల్త్ మినిస్టర్ ఉండి కూడా ఆసుపత్రులలో డాక్టర్లు కూడా సరిగా పని చేస్తలేరని ఆయన ఎద్దేవా వేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తయిన లబ్ధిదారులకు కేటాయించకపోవడం విడ్డూరమని అన్నారు. నేను ఎమ్మెల్యేనే ఉండి వందల కోట్లు తెచ్చానని మంత్రి ఉండి ఏం చేయడం లేదని విమర్శించారు. ఇవన్నీ సమస్యలతో కూడిన వినతి పత్రాల లేఖను సీఎంకు పంపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పి నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం కౌన్సిలర్ రత్నం గౌడ్, పుల్కల్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, అందోల్ పార్టీ అధ్యక్షులు చాపల వెంకన్న, సర్పంచ్ మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ వీరేందర్, నాయకులు కర్ణాకర్, జిన్నా విజయ్ కుమార్, ఇమ్రాన్, రొయ్యల సత్యం, పాల్గొన్నారు.

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ఎరువుల సరఫరా, తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

జిల్లాలో పంటల సాగు కోసం ఎరువుల కొరత లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలో ఎరువుల సరఫరా, నిర్వహణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యా లయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....జిల్లాలో సాగుకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా కావలసిన అన్ని ఎరువులు ఇక్కడే నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకే విక్రయాలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17 నుండి బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి



ఎంపీడీవో ప్రవీణ్

వాస్తవం : బెజ్జంకి

ప్రభుత్వ ఆదేశాల మేరకు బెజ్జంకి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 17 నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బెజ్జంకి ఎంపీడీవో కడవెరుగు ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 23 ప్రభుత్వ శాఖల అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరవుతారని స్పష్టం చేశారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులకు అనుగుణంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించగలరని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన బండపల్లి గౌడ సంఘ నాయకులు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం బండపల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసారు. గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కాసరపు లక్ష్మీ రాజంగౌడ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆది శ్రీనివాస్ ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర వెంకట్ గౌడ్, విక్రుతి ఎల్లయ్య గౌడ్, కొండ లక్ష్మణ్ గౌడ్, కాసారపు రాములు గౌడ్, బైరగోని దేవయ్య, శ్రీనివాస్, పల్లి సతీష్, తాళ్ల పెల్లి కాశీనాథం గౌడ్, కాసారపు ఆంజనేయులు,పల్లి మల్లేశం గౌడ్, నేరల్ల స్వామి, బొడిగ కాశీనాథం గౌడ్, పాల్గొన్నారు.

# సనుగుల గ్రామంలో హర్ ఘర్ తిరంగా



వాస్తవం : చందుర్తి

భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు చందుర్తి మండలం సనుగుల గ్రామంలో బిజెపి పార్టీ నాయకులు శుక్రవారం హర్ గర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. బిజెపి గ్రామ వార్డు సభ్యులు, బీజేపీ మండల కార్యదర్శి ఎగోలపు గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటిపైన జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా గణేష్ గౌడ్ మాట్లాడుతూ... భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు ఇంటి పైన జాతీయ జెండాను ఎగర వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్ల రెడ్డి, గంగాధర, సురేష్, పిట్టల రాజు, మోకెనపెల్లి మల్లేశం, సురేష్, కొన్నల రాజేశం, నరాగుల తిరుపతి, ప్యాటల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్ర

వాస్తవం : వేములవాడ

సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు వేములవాడ పట్టణంలో శుక్రవారం ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ...భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, 44 కార్మిక చట్టాలను కాపాడాలని, రైతు నల్ల చట్టాలు రద్దు చేయాలని, దేశప్రజలకు కేంద్రప్రభుత్వం అందుబాటులో ఉండి, సహకరించక పోగా, శ్రమకు తగ్గ ఫలితాలు లేకుండా 4 లేబర్ కోడ్ లు తీసుకు వచ్చిందని ప్రతియేటా 4 కోట్ల ఉద్యోగాలు ప్రపంచబ్యాంకులో ఉన్న నల్ల ధనం ప్రతి మనిషి అకౌంట్ లో 15 లక్షలు ఏస్తామని చెప్పారని, దేశ బ్యాంకులను ప్రైవేట్ పరం చేశారని, ప్రజా సంపద కార్పొరేట్ లకు బీజేపీ కట్టబెట్టిందని, ఉద్యోగాల భర్తీ, వేతనాల పెంపు తక్షణమే చెయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద. సుదర్శన్,




వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు, సిపిఐ పార్టీ వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, జిల్లా కార్యదర్శి దుండ్రపెల్లి రవీందర్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి పందుల మల్లేశం, ఆటో యూనియన్ నాయకులు వావిలాల శంకర్, దుర్గయ్య, ఎల్లయ్య, పండుగ. చంద్రయ్య, ఎద్దండి బాలయ్య, ఈసరి దేవన్న, పరమేష్, మండెయ్య, పాల్గొన్నారు.

# మైనారిటీ కోఆప్షన్ సభ్యురాలుగా గ్లోరీనా

## 14 మంది కౌన్సిలర్ల మద్దతు తో ఏకగ్రీవ ఎన్నిక

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ మున్సిపల్ మైనారిటీ కోఆప్షన్ (క్రిస్టియన్) సభ్యురాలిగా మారుపాక గ్లోరినా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 14 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతుతో గ్లోరినా ఎన్నికైనట్లు మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ ప్రకటించారు. కాగా మొత్తంగా కోఆప్షన్ సభ్యులను మే 13న నలుగురిని ఎన్నుకోవాల్సి ఉండగా ముగ్గురిని మాత్రమే ఎన్నుకున్నారు. మే 13న హుస్నాబాద్ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కు సంబంధించి ముగ్గురి( పున్న లావణ్య, భూక్య సరోజన, మహమ్మద్ హసన్ )ని ఎన్నుకున్నారు. ఇందులో ఇద్దరినీ జనరల్ కేటగిరి కో ఆప్షన్ సభ్యులుగా, ఒక్కరిని మైనారిటీ విభాగంలో కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నుకోవడం గమనార్హం. మరొకరిని కూడా మైనార్టీ ( క్రిస్టియన్) విభాగం నుండి ఎన్నుకోవలసి ఉండగా భిన్నాభిప్రాయాలు వచ్చాయి. దీంతో కో ఆప్షన్ సభ్యురాలు ఎన్నిక వాయిదా పడింది. అయితే ఏకాభిప్రాయం వచ్చిన తర్వాత కో ఆప్షన్ సభ్యుల ఎంపిక పూర్తి చేస్తామని మూడు నెలల కింద మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అనుకున్న విధంగా మూడు నెలల తర్వాత శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సర్వస



భ్య సమావేశంలో మారుపాక గ్లోరీనాను 14 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ల ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. అయితే కో ఆప్షన్ సభ్యురాలుగా ఎన్నికైన గ్లోరీనాను మునిసిపల్ కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కో ఆప్షన్ సభ్యురాలు గ్లోరీనా మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించి న మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే చైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తానని ఘంటాపదంగా చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగులత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్య సంపత్ నాయక్, గడిపె సతీష్‌కుమార్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్,బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్,గాదెపాక రవీందర్,వాల సుప్రజ,బత్తుల స్వరూప, కోఆప్షన్ సభ్యులు ఎండీ హసన్, భూక్య సరోజన,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

## పెన్షన్లు, సిఎఫ్‌సి నిధులపై సమీక్ష నిర్లక్ష్యంపై కఠిన చర్యల హెచ్చరిక

వాస్తవం : జైపూర్

పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శనివారం ఉన్నతాధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ముఖ్యమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జైపూర్ మండలం నుండి స్థానిక సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా మూడు ప్రధాన అంశాలపై కమిషనర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికీ చేయూత పెన్షన్లు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక సంఘం జఖీజ మంజూరు చేసిన నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా ఖర్చు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల



రోజువారీ పరిపాలన, పారిశుధ్యం, మరియు ఇతర స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తక్షణమే స్పందించి, అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజ



వాస్తవం : చందుర్తి

శ్రావణమాసం పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చారి ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమం, మహా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కందాలై వెంకటరమణాచారి మాట్లాడుతూ.... శ్రావణమాసంలో నెలరోజుల పాటు ఆలయంలో ప్రతి శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈనెల 21 రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయంలో వరలక్ష్మి వ్రతం, ఉమాపూజ కార్యక్రమము నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమాలకు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు ప్రార్థన కాగలరని, శనివారం, సోమవారం విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించబడుతుందని, ఈ శ్రావణమాసంలో నెలరోజుల పాటు వివిధ పూజా కార్యక్రమాలు మరియు కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించడం కూడా జరుగుతుందని,కాబట్టి ఈ పూజా కార్యక్రమంలో కు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు,ప్లేట్స్ పంపిణీ



కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి,శ్రీ చిట్కుల లక్ష్మీ రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ప్లేట్స్,క్రీడా దుస్తులు,ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,సర్పంచ్ నాగరాజు,మాజీ సర్పంచ్ పంజా బిక్షపతి ముదిరాజ్,పాలకవర్గ సభ్యులు,మండల మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా,కాంగ్రెస్ నాయకులు చిట్కుల వెంకట్ రెడ్డి,రంగు గణేష్,తప్పెడ శ్రీనివాస్,వెంకటేష్,ఎరుకల నరసింహులు,మేడ్చల్ రామస్వామి,సర్వింగ్ గౌడ్,చంద్రయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు విద్యార్థులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు..

# కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలి




## సర్పంచ్ శనిగరం సత్యనారాయణ

వాస్తవం : మద్దూరు

మండల పరిధిలోని నర్సాయపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత యూనిఫామ్‌లను శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సాయపల్లి సర్పంచ్,మద్దూరు మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. ప్రసూన లక్ష్మి, ఉపాధ్యాయులు ఎస్. రాజేశం, జి. ఆంజనేయులు, బి. నర్సింలు, కె. రత్నమాల, జి. సుభాషిణి, బి. రజినీకాంత్, బి. భాగ్యలక్ష్మి, గ్రామ సీఏలు రేణుక, స్రవంతి, మహిళా సంఘాల సభ్యులు స్వప్న, సహినా తదితరులు పాల్గొన్నారు.






# కార్మికుల వేతనాలు తగ్గిస్తే మున్సిపాలిటీ స్తంభిస్తుంది

## 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించాలి

## గండ్ర వెంకట రమణారెడ్డి



వాస్తవం : భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 152 మంది కార్మికుల వేతనాల్లో కోత విధించే చర్యలను బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 69 ప్రకారం వేతనాలు తగ్గించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారని తెలిపారు. అయితే ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 152 మంది కార్మికులకు ఎలాంటి కోతలు లేకుండా పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఒక్కో కార్మికుడి వేతనం నుంచి రూ.1,000 నుంచి రూ.4,900 వరకు కోత పడే పరిస్థితి ఉందని, ఇది వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతుందని అన్నారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్న సమయంలో వేతనాలు తగ్గించడం సరికాదన్నారు. ఆగస్టు 14వ తేదీ వచ్చినా కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం దారుణమని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అవసరమైతే కౌన్సిల్ తీర్మానానికి ర్యాటిఫికేషన్ తీసుకుని పాత పద్ధతిలో పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి కీలక సేవలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అవసరమైతే కార్మికులకు మద్దతుగా ఆందోళనలను ఉధృతం చేస్తామని గండ్ర వెంకట రమణారెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో శుక్రవారం సాయంత్రంలోగా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయుల అంకితభావం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం

## పొంగూరి రమాదేవి




వాస్తవం : రాజేంద్రనగర్

అంకితభావంతో ఉపాధ్యాయులు అందించే బోధన విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు దోహదపడుతుందని నారాయణ విద్యాసంస్థల చైర్మన్ పొంగూరి రమాదేవి అన్నారు. ఆస్పైర్ సమ్మిట్ లో భాగంగా అత్తాపూర్ నారాయణ పాఠశాలకు వరుసగా రెండోసారి ప్రతిభా పురస్కారం లభించింది. హైదరాబాదులో జరిగిన ఈ కార్యక్రమానికి చైర్మన్ రమాదేవి, డైరెక్టర్ పునీత్ కోతప్ప ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ... గత మూడేళ్లుగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక సమ్మిట్‌లో ఈ పురస్కారం అందుకోవడం సంతోషకరమన్నారు. నారాయణ విద్యాసంస్థల్లోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది మరింత ఉత్సాహంతో అంకితభావంతో పనిచేసేందుకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును అందించే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యను అందించేందుకు ఎప్పుడూ ముందుంటామన్నారు. సేవా దృక్పథంతో నారాయణ విద్యాసంస్థల పేరు ప్రతిష్టను మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అత్తాపూర్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా సేవలందిస్తున్న యాకూబున్నిసాకు 20వేల రూపాయల నగదు పురస్కారం, వైస్ ప్రిన్సిపల్ నైలాకు పదవేల నగదుకు పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ డి ప్రతినిధి అబీదున్నిసా, ప్రిన్సిపల్ మధుమతి, కోఆర్డినేటర్ రష్మిక, పర్హాన, శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపాల్ నైనా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నీటిని విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలి

## క్రిస్టిపాటి అంజిరెడ్డి

వాస్తవం : పాలకవీడు

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశానుసారం,మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు క్రిస్టిపాటి అంజిరెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటి తరలింపుపై తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతులకు సాగునీరు అందకుండా చేసి ఆంధ్రా రైతులకు నీటిని తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.కేఆర్ఎంబీ అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నీటిని వినియోగిస్తోందని ఆరోపించిన క్రిస్టిపాటి అంజిరెడ్డి , ఇదే అంశాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ప్రస్తుతం రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను సక్రమంగా వినియోగించ చకపోతే భవిష్యత్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి



వస్తుందని అన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నీటి వినియోగంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాలపై రాజీ పడవద్దని సూచించారు. రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.తెలం గాణ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తా మని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యారెడ్ల సత్యానారాయణ రెడ్డి, పసుపులేటి సైదులు.స ర్పంచ్ లు గణపతి రెడ్డి,మంద నాగయ్య, ఉప సర్పంచ్ సక్రు నాయక్, హరి నాయక్ పాల్గొన్నారు,

# నూతన తహసిల్దార్ భవనాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలి



వాస్తవం : మద్దూరు

తహసీల్దార్ కార్యాలయ నూతన భవనాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో నిర్మించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కు సీపీఎం బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ, గతంలో తహసీల్దార్ కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా నిర్మించడంతో ప్రజలు, ఉద్యోగులు కార్యాలయానికి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థకు చేరడంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. అయితే ప్రస్తుత కార్యాలయం కంటే మరింత దూరంలో నూతన భవనం నిర్మించేందుకు అధికారులు ప్ర యత్నిస్తున్నారని, దీనివల్ల ప్రజలకు మరిన్ని ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని మద్దూరు సెంటర్‌లో ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతంలో నిర్మించాలని, అది సాధ్యం కాకపోతే ప్రస్తుత భవనాన్ని తొలగించి అదే స్థలంలో నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా కార్యాలయాన్ని దూర ప్రాంతంలో నిర్మిస్తే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.డి. షఫీ, నాయకులు నారదాసు కనకయ్య, అల్ల శివశంకర్, అల్ల హరిష్, దువ్వల రాజు, మల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



## టిపిసిసి ఉపాధ్యక్షుడు జగ్గారెడ్డి, టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల

వాస్తవం : సంగారెడ్డి

ఈనెల 15 న సంగారెడ్డి పట్టణానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి పట్టణం లోని ఐబీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. టీపీ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలు విగ్రహాలు నెలకొల్పిన స్థలాన్ని అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించారు. ఒక లక్ష మందితో సభను విజయవంతం చేయనికి కార్యకర్తలు అందకీ దిశా నిర్దేశం చేసిన జగ్గారెడ్డి సీఎం చేతులమీదుగా విగ్రహ ఆవిష్కరణ జరుగుతున్న నేపథ్యం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లను అధికారులకు సూచించారు. విగ్రహ ఆవిష్కరణ సమయం లో సీఎం తో పాటు ఎవరెవరు పాల్గొంటారో అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి అంజనేయులు, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు రఘు గౌడ్,జార్జ్, కూన సంతోష్,కిరణ్ గౌడ్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్ , సందీప్ రెడ్డి, మొగులయ్య, పదో వార్డ్ కౌన్సిలర్ శైలేష్ రెడ్డి ఖలీల్ పాల్గొన్నారు.

# 10వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన టి ఎస్ ఐ ఐ సి సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

## రూ.23 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



వాస్తవం : సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 10వ వార్డులో పోతిరెడ్డిపల్లి మెయిన్ రోడ్డు నుంచి శివాలయం వరకు రూ. 23 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కూన వణిత సంతోష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మలా జగ్గారెడ్డి గారు పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు. 10వ వార్డు కౌన్సిలర్ శైలేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జార్జ్ పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు సంగీత, మహేష్, అశ్విన్, కాలనీ వాసులు, ప్రభుదాస్ అన్వేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సంగారెడ్డి అభివృద్ధే లక్ష్యం -- ప్రజల సంక్షేమమే ధ్యేయం.అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్న సంగారెడ్డి పట్టణం.

# రోడ్ల పై పశువులు నియత్రించాలి



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పశువులు రోడ్లపై విచ్చల విడిగా తిరుగుతున్నాయని, వాటి వలన ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్నాయని, కాబట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఉమెన్ రైట్స్ యాంటీకరేషన్ జిల్లా ఇంచార్జి పంజా బాలరాజు శుక్రవారం మున్సిపల్ కమిషన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాము, రాజయ్య, నాంపల్లి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి



వాస్తవం : హుస్నాబాద్

సీజనల్ వ్యాధులైన మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి శుక్రవారం పలు సూచనలు జారీ చేశారు. స్వల్ప జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే హుస్నాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆసుపత్రిలో అడ్మిట్ కావాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి, దోమలను నియంత్రించడానికి ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే విధిగా పాటించాలని చెప్పారు. అలాగే పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని కోరారు. వేడిగా వండిన పదార్థాలను తీసుకోవాలని, తరచూ మంచి నీటిని సేవించాలని, తలనొప్పి, వాంతులు, వికారం, ఒళ్ళు నొప్పులు ఉన్నచో సమీప ఆశా కార్యకర్త, ఏఎన్ఎం లేదా సమీపంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లాలన్నారు. అయితే శుక్రవారం మున్సిపల్ ఏరియాలో గల నల్ల రాళ్ల వాడ లో ఒక డెంగ్యూ కేసు, మండలంలోని మహమ్మదాపూర్, పోతారం ఎస్ లలో ఒక్కొక్క డెంగ్యూ కేసు నమోదు అయిందని చెప్పారు. గురువారం తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఫీవర్ ప్రొఫైల్, సి బి పి పరీక్షలు నిర్వహించడం వల్ల ముగ్గురిలో డెంగ్యూ జ్వరంగా నిర్ధారణ కావడం జరిగింది అన్నారు. మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాపిడ్ రెస్పాన్స్ టీం డెంగ్యూ కేసు నమోదైన వారి యొక్క గృహాలలో ఏసీఎం ద్రావణం చే దోమల ఉధృతిని తగ్గించడానికి స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని, వీరిని హుస్నాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అడ్మిట్ చేసి ట్రీట్ మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధుల పట్ల అజాగ్రత్త వహించకుండా సూచనలు తప్పకుండా పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మైమున, హెల్త్ అసిస్టెంట్ లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు న్యాయం టీఆర్ఎస్‌తోనే

## సర్వేశ్ ముదిరాజ్



వాస్తవం : రాజేంద్రనగర్

తెలంగాణ ఉద్యమకారులకు ప్రజలకు సరైన న్యాయం టీఆర్ఎస్ తోనే సాధ్యమవు తుందని తెలంగాణ రక్షణ సేన రాజేంద్రనగర్ నియో జకవర్గ నాయకుడు నీరుడు సర్వేశ్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కిస్మత్పూర్ లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ... తెలం గాణ ప్రజల అసంపూర్తి ఆకాంక్షలను నెరవేర్చేందుకే టీఆర్ ఎస్ పార్టీ అధినేత్రి కవిత కంకణం కట్టుకున్నారన్నారు. ఎన్ని కల ముందు అమలు కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభు త్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నా రు. పదేండ్లు అధికారంలో ఉన్నా బిఆర్ఎస్ పార్టీ కూడా ఉ ద్యమకారులను, బలహీనవర్గాలను నిర్లక్ష్యం చేసిందని ఆరో పించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరిం చేందుకు ప్రభుత్వంతో పోరాడుతామని చెప్పారు. ప్రజా సమ స్యలను పరిష్కరించడమే టీఆర్ఎస్ పార్టీ ఎజెండా అని తెలి పారు. టీఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున యువత చేరేందు కు సిద్ధంగా ఉందని సూచించారు. రాబోవు ఎన్నికలలో పార్టీ సత్తా చాటుతామని అన్నారు.

# తొలి సాదాబైనామా కేసు ఆమోదం

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

సాదాబైనామా ద్వారా జరిగిన భూ లావాదేవీల క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే తొలి సాదా బైనామా కేసు ని తంగళ్లపల్లి మండలంలోని తంగళ్ళపల్లి రెవె న్యూ గ్రామ పరిధిలో ఆమోదం పొందడం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఆర్డీఓ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సాదాబైనామా కేసులను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు భూ హక్కుల క్రమబద్ధీకరణ జరిగేలా చర్యలు తీసుకుంటున్న ట్లు తెలిపారు. జిల్లాలో తొలి కేసు ఆమోదం పొందడం సం తోషకరమైన పరిణామమని, అర్హత కలిగిన మరిన్ని సాదా బైనామా కేసులు ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనల మేర కు అర్హులైన అన్ని కేసులను ఎటువంటి జాప్యం లేకుండా దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తె లిపారు. ఈ కార్యక్రమంలో లో బాగంగా లబ్ధిదారుడైన ఇటి



కాల శంకర్ కు తంగళ్ళపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో గల 5 సర్వే నెంబర్ లో గల 0.30 గుంటల భూమి కి సంబంధి చిన 13(బి) ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శు క్రవారం అందచేశారు. ఈ కార్యక్రమశీలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తంగళ్లపల్లి తహసీల్దార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మద్దూరు కేజీబీవీలో ఘనంగా బోనాల వేడుకలు



వాస్తవం : మద్దూరు

మద్దూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కేజీబీవీలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠ శాల స్పెషల్ ఆఫీసర్ ముడికే స్వప్న, ఉపాధ్యాయుల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. అనంతరం బోనాల పండుగ వి శిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి వి ద్యార్థినులకు ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థినులు సం ప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చే శారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొం ది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో మన సంస్కృతి, సం ప్రదాయాలపై అవగాహనతో పాటు ఐక్యతా భావం పెంపొం దుతుందని స్పెషల్ ఆఫీసర్ ముడికే స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థి నులు తదితరులు పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

వాస్తవం : చిగురుమామిడి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్,బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు శామకూర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం రైతులు,ట్రాక్టర్ లతో జాతీయ జెండా హర్ ఘర్ తిరంగా ర్యాలీని వీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్ర మం లో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిగురుమా మిడి మండల ప్రభారీ ఖమ్మం వేంకటేశం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారత జాతీయ జెండా ప్రతి భారతీయుడి గర్వానికి,దేశ ఐక్యతకు ప్రతీక అన్నారు.స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.హ ర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమం కా దని,దేశం పట్ల ప్రతి పౌరుడికి ఉన్న బాధ్యతను గుర్తు చేసే ఉద్యమమన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతు నుంచి సరిహద్దు ల్లో దేశాన్ని కాపాడే సైనికుడి వరకు ప్రతి ఒక్కరి సేవలు దేశ ప్రగతికి కీలకమన్నారు.జాతీయ జెండాతో కుల మత ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.80 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవం జరు పుకొంటున్న వేళ 150 సంవత్సరాల వందేమాతర గీతంకు పూర్తయిన సందర్భంగా యువతలో దేశభక్తి,జాతీయ



భావాలను మరింత పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా లాంటి కార్యక్రమాలు దేశభక్తిని,ప్రజల ఐక్యతను చాటిస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శు లు గునుకుల మధుసూదన్ రెడ్డి,బుద్ధర్తి మహేందర్, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు అచ్చ రవీందర్,మాజీ జిల్లా అధి కార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,కంది శంకర్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు గందే చిరంజీవి,మండల పార్టీ కార్యదర్శి నక్క రాజేందర్,బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు సిద్దంకి అనిల్,మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు బుర్ర విజయ, బిజెపి ఓ బీసీ మోర్చ మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, బిజెపి దళిత మోర్చ మండల అధ్యక్షుడ, దొంత కరుణా కర్,తీగలకుంటపల్లి మాజీ సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచం ద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. శుక్రవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు బిజెపి రాష్ట్ర కార్యాలయ ఆధ్వ ర్యంలో తిరంగా ర్యాలీ జరిగింది. ప్రతి ఒక్కరూ దేశభక్తిని చా టుతూ జాతీయ ఐక్యత ప్రతిబింబించేలా తమ ఇంటిపై



జాతీయ జెండాను ఎగరవేయాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాండు యాదవ్, మధుసూదన్ రెడ్డ, మహేష్ యాదవ్, అమర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆలయాల వద్ద భక్తుల సందడి

వాస్తవం : జూబ్లీహిల్స్

శ్రావణ తొలి శుక్రవారం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన విశిష్టమైన రోజులలో ఒకటి. శ్రావణమాసంలో వచ్చే ప్రతి శుక్రవారము లక్ష్మీదేవికి ప్రీతికరమైనదే అయినప్ప టికీ మాసారంభంలో వచ్చే మొదటి శుక్రవారం ఒకటి. అటు వంటి మొదటి శుక్రవారం అయిన రోజు జూబ్లీహిల్స్ నియో జకవర్గంలోని ఆలయాల వద్ద భక్తులు సందడి చేశారు. ప్రతి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మహిళ భక్తుల సందడి ఎక్కువగా ఉండటం వాస్తవం జూబ్లీహిల్స్ నియోజకవర్గ రిపోర్టర్‌కి కనపడింది.



# వేమనపల్లి మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**వాస్తవం : చెన్నూరు ఆర్సీ**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు ఏటా రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ మండల కేంద్రంలో దేశభక్తి స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్టీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అడే ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ , ఎస్సీ మోర్చా నాయకులు కొట్టూరు పోశయ్య , మహిళా మోర్చా నాయ కురాలు లావణ్య,మండల ప్రధాన కార్యదర్శి ఏనుముల వెంకటేష్ , ఎస్టీ మోర్చా నాయకులు కుర్మ లస్మయ్య , బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా
# పుట్ట లక్ష్మణ్ ఎన్నిక



**వాస్తవం : మేడిపల్లి :** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బారాబంకి జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ వేడుకల అనంతరం నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణకు చెందిన విద్యార్థి నా యకుడు పుట్ట లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్‌కు చెందిన పుట్ట లక్ష్మణ్ విద్యా రంగంలో విద్యార్థుల హక్కుల సాధనకై సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో జాతీయ నాయకత్వం అప్పగించిన ఈ బాధ్య తను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తానన్నారు. పుట్ట లక్ష్మణ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# చీకటిలో కొండాపూర్ ఆస్పత్రి

**రోగుల ప్రాణాలతో చెలగాటమాడకండి**
**కరెంట్ లేక అత్యవసర చికిత్సకు అంతరాయం..**
**అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం**






**వాస్తవం : శేరిలింగంపల్లి**

కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యవసర వైద్య సేవలు కొనసాగుతున్న సమయంలో విద్యుత్ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. కోవిడ్ ఓపీ, ఆయుష్ ఓపీతో పాటు వివిధ వైద్య విభాగాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ అంతరాయం వల్ల రోగులకు అసౌకర్యం కలగడమే కాకుండా అత్యవసర చికిత్సలకు కూడా ఆటంకం కలిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. కరెంట్ లేక రోగులు చీకట్లో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కరెంట్ లేక అత్యవసర చికిత్సను ఎలా అందిస్తారు? ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ.. కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అత్యవసర వైద్య సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడకుండా వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, పొట్ట నరేందర్ యాదవ్, ఎం.డి. అల్లావుద్దీన్ పటేల్, విజయ కుమార్ రెడ్డి,మమత, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్‌పన్‌లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

**అదర గొట్టిన చిన్నారులు**



**వాస్తవం : పటాన్చెరు**

బచ్‌పన్ ఎహెచ్‌పిఎస్ ప్రైమరీ, బీరంగూడలో నర్సరీ ఫ్యాన్సీ డ్రస్ పోటీని రంగురంగుల వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు సి. హెచ్. శ్రీనివాస రావు,ఆర్. శిరిషారెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ రాఘవేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారులు కార్టూన్ పాత్రలు, పౌరాణిక పాత్రలు మరియు వివిధ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులతో అందంగా అలంకరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత మరియు ఉల్లాసభరితమైన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకొని కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపాయి. ఈ పోటీ ద్వారా చిన్నారులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి మరియు సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం లభించింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# ఆర్టీసీ పంద్రాగస్టు వేడుకల్లో బీసీ సంఘాలకు అవకాశం కల్పించాలి

**పున్న హరికిషన్**



**వాస్తవం , హైదరాబాద్, ఆగస్టు 14:**

టీ జి ఎస్ ఆర్ టి సి పంద్రాగస్టు సంబరాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలకు మేనేజ్మెంట్ నుండి ఆహ్వానం అందలేదని.. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ యాజమా న్యాన్ని ఆదేశించి ఆయా సంఘాలకు అవకాశం కల్పించాలని టి జి ఎస్ ఆర్ టి సి బీసీ ఈ డబ్ల్యూ ఏ, ఎస్ టి ఎం యు జనరల్ సెక్రెటరీ పున్న హరికిషన్ డిమాండ్ చేశారు. ఆర్టీసీలో 90% ఉద్యోగులు బిసి ఎస్సి ఎస్టి వర్గాలకు సంబంధించిన వాళ్ళు ఎక్కువగా ఉన్నట్లుగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ విసి అండ్ ఎండికి స్వయంగా ఆ సంఘాలకు గుర్తింపు నివ్వాలని తెలిపినప్పటికీ.. యాజమాన్యం వివక్ష చూపడం పద్ధతి కాదని విమర్శించారు. ఇప్పటికైనా యజమాన్యం స్పందించి మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించి అధికారిక కార్యక్రమాలకు గుర్తింపునిచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులందరూ కలిసి ప్రత్యక్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ ఐటీఐ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు

**వరంగల్ యువతకు**
**స్థానికంగానే ఉద్యోగాలు కల్పించేలా**
**ఆధునిక స్కిల్ ట్రైనింగ్**
**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం**



**వాస్తవం : వరంగల్, ఆగస్టు 14:**

ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్య అందించిన ఐటీఐకి నూతన భవనం అవసరమన్నారు. రాబోయే మరో 50 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా మెరుగైన సాంకేతిక విద్య, శిక్షణ అందించేందుకు రూ.25 కోట్లు మంజూరు చేయడం గొప్ప నిర్ణయమన్నారు. నాలుగు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేశారని తెలిపారు. వరంగల్ నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు, రైల్వేలు, ఇతర సంస్థలకు అవసరమైన నైపుణ్యాలపై ఐటీఐలోనే శిక్షణ అందించాలని సూచించారు. రైల్వే రంగంలో భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను గుర్తించి, నోటిఫికేషన్లు వెలువడే ముందే యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఐటీఐతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను ఆధునిక సాంకేతిక విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఐటీఐలో గతంలో చదివిన సుమారు 50 వేల మంది పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి, వారితో అనుసంధానం ఏర్పాటు చేసి కళాశాల అభివృద్ధికి వారి సహకారం తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దడంతో పాటు ఖాళీ ప్రదేశాలను గ్రీన్ ఏరియాలుగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. వరంగల్ యువతకు నాణ్యమైన సాంకేతిక విద్య, ఆధునిక నైపుణ్య శిక్షణ అందించి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఐటీఐని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి సురేందర్, జక్కుల రవీందర్, బోడ డిన్న, డివిజన్ అధ్యక్షులు సంగీత్, అంబేద్కర్ రాజు, గోల్కొండ సాంబయ్య,సృజన్,క్రాంతి పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేద్దాం

**కాట శ్రీనివాస్ గౌడ్**



**వాస్తవం : పటాన్చెరు**

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంగారెడ్డిలో రేపు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొనే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్య కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ ప్రజలను పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలించేలా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు శ్రీకారం చుట్టిందని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జనగణన-2027పై కేంద్రం కీలక నోటిఫికేషన్

## తొలిసారిగా సమగ్ర కుల గణన

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన-2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు. సెన్సస్ యాక్ట్, 1948లోని సెక్షన్ 15 ప్రకారం పౌరుల వ్యక్తిగత సమాచారానికి పూర్తి చట్టబద్ధ రహస్య రక్షణ ఉంటుంది.

# ప్రజా సమస్యలపై
# చర్చలు లేని పార్లమెంటు ఎందుకు?



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

**సభా** సమయాన్ని వృథా చేయటం అంటే ప్రజాధనాన్ని వృథా చేయడమే. గురువారం తెరపడిన వర్షాకాల సమావేశాలు ఈ సత్యాన్ని మరోసారి నిర్ధారించాయి. ఢిల్లీలో విద్యార్థులపై పోలీసు లాఠీఛార్జీలు, అయోధ్య రామమందిర విరాళాల చోరీ ఆరోపణలు, నీట్ ప్రశ్నపత్రం లీక్ వంటి ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల నిరసనల మధ్య సభ పలుమార్లు వాయిదా పడింది. ఎలాంటి చర్చ లేకుండానే 12 బిల్లులు ఆమోదం పొందాయి. వాటిలో 10 బిల్లులు చర్చ లేకుండానే పాస్ అయ్యాయి. గనులు, ఖనిజాల సవరణ బిల్లు వంటి రాష్ట్రాల అధికారాలను పరిమితం చేసే ముఖ్యమైన చట్టం కూడా అదే విధంగా ఆమోదం పొందింది. ప్రారంభం నుంచి సభలో కనిపించని ప్రధాని, హోమ్ మంత్రి చివరి రోజు మాత్రమే హాజరయ్యారు. వందేమాతరం ఆరు చరణాలు వినిపించిన తర్వాత స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. సాధారణ ముగింపు ప్రసంగం కూడా లేదు. ఇది కేవలం ఒక సమావేశం కాదు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో కొనసాగుతున్న ఒక పెద్ద రాజకీయ తంతు నమూనా.

2014 నుంచి బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంట్‌ను చర్చల వేదికగా కాకుండా బిల్లులు పాస్ చేసే యంత్రంగా మార్చేసింది. పదిహేనో లోక్‌సభలో బిల్లుల్లో 71 శాతం పార్లమెంటరీ కమిటీలకు పంపబడ్డాయి. పదహారో లోక్‌సభలో అది 27 శాతానికి పడిపోయింది. పదిహేడో లోక్‌సభలో మరింత తగ్గి 16 శాతానికి చేరుకుంది. పదిహేడో లోక్ సభలో పాస్ అయిన 172 బిల్లుల్లో 64 బిల్లులు ఒక గంట కంటే తక్కువ చర్చతోనే ఆమోదం పొందాయి. ముప్పై ఐదు శాతం బిల్లులు గంట లోపు చర్చతోనే పాస్ అయ్యాయి. బడ్జెట్ ప్రతిపాదనల్లో 67 నుంచి 80 శాతం వరకు చర్చ లేకుండానే గిల్లోటిన్ చేయబడ్డాయి. 2023లో మొత్తం బడ్జెట్ ఏ మాత్రం చర్చ లేకుండానే పాస్ అయింది. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కావు. అవి ప్రజాస్వామ్యం బలహీనపడుతున్న దిశను చూపిస్తున్నాయి.

పార్లమెంటరీ కమిటీల ప్రాత ఇక్కడ కీలకం. కమిటీలు బిల్లులను వివరంగా పరిశీలిస్తాయి. నిపుణుల అభిప్రాయాలు, వివిధ వర్గాల సూచనలు, ప్రజల అభ్యంతరాలు సేకరించి సవరణలు సూచిస్తాయి. ఇది చట్టాల నాణ్యతను పెంచుతుంది. లోపాలను సరిదిద్దుతుంది. ప్రజా ప్రయోజనాలను కాపాడుతుంది. కమిటీలకు పంపకుండా బిల్లులు పాస్ చేయడం అంటే ఈ ముఖ్యమైన దశను పక్కన పెట్టడం. చట్టాలు తొందరపాటుతో రూపొందితే అవి అమలులో సమస్యలు సృష్టిస్తాయి. గతంలో కమిటీలు సూచించిన సవరణలు చాలా బిల్లులను మెరుగుపరిచాయి. ఇప్పుడు ఆ ప్రక్రియ దాదాపు నిలిచిపోయింది. ఇది కేవలం ప్రక్రియా లోపం కాదు. ప్రజాస్వామ్య పర్యవేక్షణ బలహీనపడడం.

రాష్ట్రాల హక్కులపై ప్రభావం మరింత ఆందోళనకరం. గనులు, ఖనిజాల సవరణ బిల్లు రాష్ట్రాల అధికారాలను పరిమితం చేస్తూ కేంద్రానికి మరిన్ని అధికారాలు ఇస్తోంది. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు తమ సహజ వనరులపై నియంత్రణ కలిగి ఉండాలి. ఆ హక్కులను కేంద్రం తగ్గించడం సమాఖ్య సూత్రాలకు వ్యతిరేకం. చర్చ లేకుండా, కమిటీ పరిశీలన లేకుండా ఇలాంటి బిల్లులు పాస్ అవ్వడం రాష్ట్రాల స్వయంపాలనను బలహీనపరుస్తుంది. రాష్ట్రాలు తమ అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా విధానాలు రూపొందించుకునే స్వేచ్ఛ తగ్గుతుంది. ఇది కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో ఉద్రిక్తతలు పెంచుతుంది. ప్రజలకు సమీపంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకునే అవకాశం తగ్గితే ప్రజాస్వామ్యం మరింత దూరమవుతుంది.

పార్లమెంట్ అనేది ప్రజల సమస్యలు చర్చించే వేదిక. ఇక్కడ చట్టాలు రూపొందించడం మాత్రమే కాదు, ప్రభుత్వాన్ని నిలదీయడం, విధానాలను పరిశీలించడం కూడా జరగాలి. కానీ ఇప్పుడు జరుగుతున్నది దానికి వ్యతిరేకం. ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తే సభ వాయిదా పడుతుంది. వాయిదా పడినా బిల్లులు మాత్రం పాస్ అవుతాయి. మంత్రి మాత్రమే మాట్లాడి, మిగతా సభ్యులు మౌనంగా ఉండి, వాయిస్ వోట్‌తో చట్టాలు అవుతున్నాయి. ఇది చర్చ కాదు. ఇది ఆమోదం మాత్రమే. ప్రజల డబ్బుతో నడిచే సభలో సమయం వృథా కావడం ప్రజాధనం వృథా కావడమే. ఒక సమావేశం నడపడానికి కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. ఆ సమయంలో చర్చ జరగకపోతే ఆ ఖర్చు ఎందుకు?

ప్రతిపక్షాలు కూడా తమ నిరసనలను సభలో చర్చగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వం తన సంఖ్యాబలంతో సభను నడిపిస్తూ చర్చను పక్కన పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకం. గతంలో కూడా



కొన్ని బిల్లులు తొందరగా పాస్ అయ్యాయి. కానీ ఇప్పుడు అది నియమంగా మారిపోయింది. కమిటీలకు పంపకుండా, నిపుణుల అభిప్రాయాలు తీసుకోకుండా, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చట్టాలు రూపొందించడం ప్రమాదకరం. ఆ చట్టాలు ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తాయి. రాష్ట్రాల హక్కులను పరిమితం చేసే బిల్లులు, న్యాయ వ్యవస్థను మార్చే బిల్లులు, పరీక్షల్లో మోసాలను అడ్డుకునే బిల్లులు ఇలా, అన్నీ చర్చ లేకుండా పాస్ అవుతున్నాయి.

పార్లమెంట్ ఉత్పాదకతను బిల్లుల సంఖ్యతో కొలవడం తప్పు. నిజమైన ఉత్పాదకత అంటే చర్చ, పరిశీలన, సవరణలు. ప్రస్తుతం జరుగుతున్నది ఉత్పాదకత కాదు. అది యాంత్రిక ఆమోదం. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు సభలో మాట్లాడకుండా, ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా చట్టాలు రూపొందితే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. సభా సమయాన్ని కాపాడుకోవడం, చర్చను ప్రోత్సహించడం, కమిటీలను బలోపేతం చేయడం, రాష్ట్రాల హక్కులను గౌరవించడం అవసరం. లేకపోతే పార్లమెంట్ కేవలం ఒక ఆమోద వేదికగా మిగులుతుంది. ప్రజల డబ్బు, ప్రజల సమయం, ప్రజల విశ్వాసం , అన్నీ కూడా వృథా అవుతాయి. ఇది కేవలం ఒక సమావేశం ముగింపు కాదు. ఇది ప్రజాస్వామ్యం ఎలా దిగజారుతోందో చూపించే హెచ్చరిక.

# ఎల్‌నినో..ఎల్లంపల్లి..మధ్యలో చేతబడి

**మంత్రాలకు చింతకాయలు రాలుతాయా?**

**సీఎం నోటినుంచే చేతబడుల మాటలా**

**రేవంత్ సార్...**

**ఇవేం రాతియుగపు ముచ్చట్లు**

**మంత్రాలకు వానలు ఆగుతయా?**

**ఎల్‌నినో ప్రపంచ వాతావరణ సమస్య**

**చేతబడులతో వానలు కురవడాలు,అడ్డుకోవడాలు ఏంది?**



మానసాని కృష్ణారెడ్డి
9618616110

**ఎల్‌నినో** వచ్చింది.. మొత్తం ఎక్కడికక్కడ ఎండిపోతుందని అన్నారు. కానీ, ఎల్‌నినో వచ్చిన సమయంలోనే ఎల్లంపల్లి నిండింది. హైదరాబాద్‌కి తాగునీటి సమస్య లేకుండా దేవుడే వానలు కురిపించాడు. కొంతమంది మాత్రం కర్ణాటక, తమిళనాడు పోయి 'కరువు రావాలె.. జనాలు చచ్చిపోవాలే.. ఈ ప్రభుత్వం బద్నాం కావాలి' అని అఘోరా పూజలు చేశారు. అట్లాంటి దుర్మార్గులు ఎంత ఘోరంగా అఘోరా పూజలు చేసినా దేవుడు వాళ్ల దిక్కు లేడు. దేవుడు మన దిక్కే ఉన్నాడు. పదేళ్లు అధికారంలో ఉండి పక్క రాష్ట్రాలకు పోయి చేతబడి చేస్తారా? ఆ చేతబడి తిరగబడితే ఏమైతదో తెలుసు.బుద్ధి సక్కగా లేకపోతే చేతబడి కూడా తిరగబడతది. ఫార్మ్ హౌస్‌లో నుంచి బయటికి వెళ్లకుండా అయితది.తిరగబడి మిమ్మల్నే అష్ట దిగ్బంధం చేస్తది' ..ఈ మాటలు అన్నది ఎవరో అనామకులు కాదు. సాక్షాత్తు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఇవి.గురువారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి జాలువారిన విమర్శలు ఇవి.గత కొద్ది రోజులుగా మునుపెన్నడూ వినని విమర్శలను మనం బాధ్యతకల ప్రజాప్రతినిధుల నుంచి వింటున్నాం.రాష్ట్రంలో వర్షాలు పడొద్దని,కరువుకాటకాలతో జనం ఆగం కావాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కర్నాటక,తమిళనాడుల్లో అఘోరాల చేత పూజలు చేయించారని కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.వీరు చేసిన వ్యాఖ్యలపైన సర్వత్రా విస్మయం వ్యక్తమయింది.ఈ వ్యాఖ్యలకు కొనసాగింపుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కూడా హరీశ్ రావు పైన ఇవే విమర్శలు చేయడం మరింత కలకలం రేపాయి.ఓ పక్క శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతుంటే అధికార పక్షంలో ఉన్న బాధ్యతకల నేతల నుంచి ఇలాంటి మూఢ నమ్మకాలను విశ్వసించే తరహా వ్యాఖ్యలు రావడంపైన సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.ఇదిలా ఉంటే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ నోటి నుంచే చేతబడులు చేశారంటూ భహిరంగ వేదిక మీద నుం చి వ్యాఖ్యలు వినాల్సి రావడం గమ నార్హం. ఓ వైపు చేతబడి,బాణామతి, దెయ్యాలు,మంత్రాలు వంటి మూఢ నమ్మకాలతో పాటు బాల్యవివాహాలు,కుల వివక్షత, అంటరానితం వంటి అనేక సామాజిక దురాచారాలను పారద్రోలడానికి ప్రభుత్వాలు ప్రతీ సంవత్సరం వందల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న విషయం తెల్సిందే.అలాంటి ప్రభుత్వ ముఖ్యనేత హోదాలో ఉన్న ముఖ్యమంత్రి నోటి నుంచే చేతబడులు చేశారంటూ విమర్శలు చేయడం పూర్తిగా అవివేకమే.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తన నోటికి పదును పెట్టి ఒక్కో రాజకీయ మెట్టు ఎక్కుకుంటూ తెలంగాణకు ముఖ్యమంత్రి కాగలిగారు.

అయితే ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఉపయోగించిన భాష,చేసిన విమర్శలు పార్టీ కార్యకర్తల్లో కేరింతలు కొట్టించి ఉండొచ్చు.ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చున్న తర్వాత కూడా అదే తరహాలో నోటికి పదును పెడితే రాజకీయంగా తనకు మేలు కల్గుతుందనో లేక ప్రతిపక్షాలకు దీటైన జవాబు ఇచ్చినట్లుగా ప్రజలు మరింత ఆదరిస్తారని రేవంత్ అనుకున్నట్లుగా ఉంది.అందుకే సీఎం అయిన తర్వాత కూడా పలు వివాదాస్పద వ్యాఖ్యలు,ముఖ్యమంత్రి కుర్చీ హోదాకు తగని విమర్శలు చేస్తూ వచ్చారు.ప్రతిపక్ష నేతలు కేసీఆర్,కేటీఆర్,హరీశ్ రావుల మీద హద్దులు మీరి విమర్శలు చేసిన సందర్భాలను కూడా గతంలో చూశాం.వాస్తవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఇప్పటివరకూ ఏ ముఖ్యమంత్రి కూడా రేవంత్‌లా హద్దుమీరి విమర్శలు చేయలేదు.ఇప్పుడు తాజాగా రాష్ట్రంలో వర్షాలు పడొద్దని, జనం కరువుతో చచ్చిపోవాలని కొందరు పక్క రాష్ట్రాలకు పోయి చేతబడులు చేస్తున్నారనడం ఓ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి తగదు.అంటే చేతబడులు, మంత్రాలు,బాణామతులు వంటి విషయాలను సీఎం రేవంత్ నమ్ముతున్నారా? ఇలాంటి మంత్రాలతో వానలు కురిపించొచ్చా? లేక వర్షాలను అడ్డుకోవచ్చా? అలాంటప్పుడు ఈ శాస్త్ర విజ్ఞానం ఎందుకు? ఇలాంటి చేతబడులతోనే మళ్లీ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావచ్చు కదా? ఈ విషయాలన్నీ రేవంత్ రెడ్డికే తెలియాలి.ఎల్‌నినో వచ్చినా ఎల్లంపల్లి నిండిందని దేవుడు వర్షాలు కురిపించాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం రాతి యుగం నాటి మాటలుగానే భావించాల్సి ఉంటుంది. ఎల్‌నినో ప్రభావం ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉంటుంది.ఇంకా మన దేశంలో లేదా తెలంగాణలో ఎల్‌నినో వచ్చిందో లేదో కూడా ఇంకా పూర్తిగా నిర్ధారణ కాలేదు.ఇది వర్షాకాల సీజన్.సహజంగా వర్షాలు కురుస్తాయి.ఒక్క ఎల్లంపల్లి డ్యామ్ నిండినంత మాత్రాన రాష్ట్రంలో సాగు,తాగు నీటి కొరత తీరదు కదా? మరి దేవుడే వర్షాలు కురిపించినప్పుడు ప్రపంచం మొత్తం కురిపించాలి కదా? అంటే ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా దేవుడు అభిమానం చూపెడుతాడా? అనేది ప్రశ్నకు కూడా రేవంతే సమాధానం చెప్పాలి.సీఎం రేవంత్ రెడ్డి వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని రాబోయే కరువు ముప్పును సమర్థవంతంగా ఎదుర్కోవాల్సింది పోయి వానలు కురవకుండా ప్రతిపక్షాలు చేతబడులు చేస్తున్నాయి..దేవుడు వర్షాలు కురిపించాడు.. దేవుడు మా దిక్కే అంటూ ఏదో అనామకుడి తరహాలో వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉంది.అంటే తన పాలనా సామర్థ్యం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుని చేతబడి అనే నెపం ప్రతిపక్ష పార్టీల మీద నెట్టడం

**సందర్భం**

అనేది రేవంత్ రాజకీయ అపరిపక్వతకు నిదర్శనంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.వాస్తవానికి ఇప్పటికీ తెలంగాణలో చేతబడులు,మంత్రాల నెపంతో సాటిమనుషులనే కిరాతకంగా అంతమొందిస్తున్న దుర్ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ప్రభుత్వాలు చేసిన కృషి, ప్రజల్లో వచ్చిన చైతన్యంతో ఇప్పుడు ఈ హత్యాకాండలు తగ్గుముఖం పట్టినా ఇంకా అక్కడక్కడా చోటుచేసుకుంటూనే ఉన్నాయి.మంత్రాలకు చింతకాయలు రాలకున్నా తలకాయలు రాలిన దారుణ ఘటనలను పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వాలు,అధికారులు ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు.వారు చేసిన కృషి ఫలితంతో పాటు మారుతున్న కాలం,పెరిగిన శాస్త్ర విజ్ఞానంతో చేతబడులు,మంత్రాలు, తాంత్రిక విద్యలపై జనంలో బాగా అవగాహన పెరిగింది.ఇలాంటి సందర్భంలో స్వయంగా అధికార పార్టీ కాంగ్రెస్ చీఫ్ మహేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలే చేతబడులు ఉన్నాయనే నమ్మకాన్ని ప్రజల్లో మళ్ళీ పెంచిపోషించే తరహాలో మాట్లాడటం దారుణం.బాధ్యతకల ఈ ఇరువురు నేతలు చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పూర్తిగా దిగజారిందనే చెప్పాలి.అసలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అంటేనే వీరి నాయకత్వ వైఫల్యాన్ని ఇతరుల మీద తోసేసి రాష్ట్రంలో వానలు కురకపోతే ప్రతిపక్షాలు చేతబడులు చేయడంతోనే జరిగిందని, ఎరువుల కొరత ఏర్పడటానికి ప్రతిపక్షాలు చేసిన తాంత్రిక పూజలే కారణమని చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. వాస్తవానికి చేతబడి అనేది ప్రత్యర్థులను మానసికంగా దెబ్బతీసే మైండ్ గేమ్. నన్నెవరో ఏదో చేస్తున్నారంటూ మనిషి మెదళ్లలో అనుమానం రేకెత్తించడంతో శత్రువు మానసికంగా నిర్వీర్యం అవుతాడు.ఎప్పుడయితే మానసిక నిర్వీర్యం మొదలవుతుందో దైనందిక జీవితంలో జరిగే ప్రతీ చర్యకు చేతబడే కారణమనే కోణంలో అలోచన మొదల వుతుంది. దీంతో తమ పతనానికి కారకులు అని తమకు గిట్టనివారని అనుమానించి వారిని వారి నోటి నుంచి మంత్రాల ఉచ్చరణ ఉండరాదనే కారణంతో వారి పళ్లు ఊడగొట్టి వారి నోటిలో మలమూత్రాదులను పోసి వారిని దారుణంగా హింసించి కిరాతకంగా అంతమొందించిన అమానవీయ ఉదంతాల చరిత్ర ఎంతో పెద్దది.అలాంటి రక్త చరిత్రలను రూపుమాపడానికి ప్రభుత్వాలు, అధికారులు ప్రజల్లో అవగాహన పెంచారు.దోషులకు శిక్షలు పడేలా చట్టాల రూపకల్పన జరిగింది.మరి ఇలాంటి ఘోర మూఢ నమ్మకాలపై విశ్వాసం పెంచేలా.. చేతబడులు ఉన్నాయనే నమ్మకాన్ని జనంలో కల్గేలా బాధ్యతకల స్థానాల్లో ఉన్న నాయకులు మాట్లాడటం ఏం రాజకీయమో వారికే తెలియాలి. ఇప్పటికీ ఎప్పటికీ వర్షాలు కురిపించే లేక అడ్డుకునే శక్తి ఏ మంత్రాలకు,తంత్రాలకు లేదు.వర్షాలు కురవడం,ఎండలు మండిపోవడం వంటి అంశాలు వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు. నానాటికి పెరిగిపోతున్న కాలుష్యం మూలంగా ఇప్పటికే ప్రతీ యేడు వర్షపాతం తగ్గుముఖం పడుతోంది.పర్యావరణ విధ్వంసంతో రానురాను ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ఏటికి ఏడు పెరిగిపోతూ వస్తున్నాయి.ముంచుకొస్తున్న పర్యావరణ ముప్పులను ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలు అనేక సమావేశాలు,శాస్త్ర ప్రయో



గాలు చేస్తూనే ఉన్నాయి. ఎల్‌నినోలు, కరోనాల వంటి వాటిని ఎదుర్కోవాలంటే శాస్త్రంతో పనేకాని మంత్రాలు, చేతబడులతో కాదనే విషయాన్ని రాజకీయ నేతలు గుర్తెరగాలి. రాజకీయాల్లో విమర్శలు సహజమే.పాలనా వైఫల్యాలను ఎండగట్టడం కూడా సర్వసాధా రణమే. అంతే తప్ప ప్రతిపక్ష,అధికార పక్షాలు ఒకరిని మరొకరు విమర్శించు కోవడానికి చేతబడులు,మంత్రాలు తంత్రా లంటూ జనంలో మళ్ళీ మూఢ నమ్మకాలను నమ్మేలా మాట్లాడకపోవడం మంచిది. ఎందుకంటే చేతబడులు అంటే విశ్వసించని వారు ఎంత మంది ఉంటారో విశ్వసించేవారు కూడా అంతే ఉంటారు. అలాంటి పరిస్థితుల్లో ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నవారు చేతబడులు చేశారంటూ వ్యాఖ్యలు చేయడం మూఢ నమ్మకాలను విశ్వసించే వారిలో మరింత నమ్మకాన్ని పెంచేలా ఉన్నాయి.మరి బాధ్యతకల పదవిలో ఉన్న సీఎం రేవంత్ నోటినుంచి ఇలాంటి విమర్శలు,వ్యాఖ్యలు రావడం ప్రభుత్వ ప్రతిష్ఠను పూర్తిగా దిగజార్చేవే.ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను హుందాగా ఉపసంహరించుకుంటే ఆయన గౌరవం పెరుగుతుంది.మరి ఆ దిశగా రేవంత్ ఆలోచిస్తారో లేక రేపటి రోజున రాష్ట్రంలో కూరగాల ధరలు పెరగడానికి కారణం ప్రతిపక్ష పార్టీలు చేసిన ఇంకేదో పూజలు కారణం అంటారో ఏమో.

...............

# అత్యంత వైభవంగా గోదావరి పుష్కరాలు

- సెప్టెంబర్ మొదటివారంలో పనులు మొదలు పెట్టాలి
- ఆగస్టు చివరి నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి
- నాణ్యతలో రాజీ పడకుండా శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి
- కేబినెట్ సబ్ కమిటి సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

**గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.**





**వాస్తవం , హైదరాబాద్, ఆగస్టు 14:**

గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కేబినేట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా... కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కేబినేట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గోదావరి పుష్కరా లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లు కేటాయించింద న్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాలకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమైన ప్రాంతాల్లో... ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలా అని... నాణ్యతలో రాజీ పడొద్దని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. వర్క్ ప్రోగ్రెస్ ను రోజువారీగా తెలుసుకునేలా ప్రత్యేక డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తేవాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమష్టిగా పని చేస్తేనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కరాలు విజయవంతం అవుతాయన్నారు.

## సమన్వయ లోపం ఉండకూడదు

శాఖల మధ్య సమన్వయం లోపం తలెత్తకుండా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలన్నారు. ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ మిస్ అయితే వెంటనే గుర్తించి, లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, పండితులను పుష్కర ఏర్పాట్లలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. కేబినేట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని... అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సింగరేణి స్కూల్ బస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**వాస్తవం ,గోదావరిఖని, ఆగస్ట్ 13:**

గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో సింగరేణి స్కూల్‌కు స్పాన్సర్ చేసిన నూతన స్కూల్ బస్‌ను శుక్రవారం సెక్టర్-2లోని సింగరేణి స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యం, భద్రతను దృష్టిలో పెట్టుకుని స్కూల్ బస్‌ను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పాఠశాలకు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ బస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.సింగరేణి స్కూల్‌కు స్కూల్ బస్‌ను స్పాన్సర్ చేసిన గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, స్థానిక కార్పొరేటర్ కాల్వల పద్మావతి, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వర్షాలకు దెబ్బతిన్న హనుమాన్ తండా రోడ్డుకు మోక్షం

**బాటసారుల కష్టాలు దూరం**

**రోడ్డును చదును చేయించిన కొండాపూర్ సర్పంచ్ వంకాయల గౌతమి-ప్రశాంత్**





**వాస్తవం : కోనరావుపేట**

ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలోని హనుమాన్ తండాకు వెళ్లే రహదారి తీవ్రంగా దెబ్బతిని బురదమయంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు చేరడంతో కాలినడకన వెళ్లే గ్రామస్థులు, బడి పిల్లలు, రైతులతో పాటు వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. తండావాసుల ఇబ్బందులను గమనించిన గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి-ప్రశాంత్ గ్రామపంచాయతీ పాలకవర్గంతో వెంటనే స్పందించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి ప్రత్యేక చొరవ తీసుకుని ట్రాక్టర్ల ద్వారా మోరం తెప్పించి, రహదారిపై ఉన్న గోతులను పూడ్చివేసి చదును చేయించారు. దీంతో రహదారి పూర్వ స్థితికి వచ్చి రాకపోకలు సులభతరమయ్యాయి.ఈ సందర్భంగా సర్పంచ్ వంకాయల గౌతమి-ప్రశాంత్ మాట్లాడుతూ.....గ్రామ ప్రజల సంక్షేమం, సౌకర్యాలే తమ మొదటి ప్రాధాన్యమని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా ఈ పనులు పూర్తి చేశామన్నారు. కొండాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. హనుమాన్ తండా రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి ఆయన సహకారంతో త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని వెల్లడించారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరు భాగస్వాములై పంచాయతీ పాలకవర్గానికి సహకరించాలని కోరారు. తక్షణమే స్పందించి రోడ్డుకు మరమ్మత్తు చేయించిన సర్పంచ్ కు తండావాసులు ధన్యవాదాలు తెలిపారు.

# బీసీలను అణగదొక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనసాగించండి**

**జ్యోతిబాపూలే స్ఫూర్తితో విద్యార్థులు చట్టసభల్లోకి రావాలి**

**నాణ్యమైన విద్యను అందించే బాధ్యత నాది**

**చదువుతోటే మీ తలరాతలు.. తెలంగాణ రాత మారుతుంది**

**రోజుకు 18 గంటలు పని చేసే సత్తా నాకు ఉంది**

**మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్**





**వాస్తవం : హైదరాబాద్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అవమానించి ఉన్నత చదువులు చదువుకోనివ్వకుండా బర్రెలు, గొర్రెలు పెంచుకోండి.. చేపలు పట్టుకోమని అణగదొక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్లెస్ రోడ్డులో మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, దిద్దిళ్ళ శ్రీధర్ బాబు తదితరులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ , మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను దేశంలో ఎక్కడకిపోయినా చూస్తుంటాం.. కానీ ఇక్కడ ఒక వైపు అంబేద్కర్ , మరో వైపు ఇందిరా గాంధీ, మరో వైపు పీవీ నరసింహారావు, మరో వైపు జ్యోతి బాపూలే విగ్రహాలను ఆవిష్కరించుకున్నామని గర్వంగా తెలిపారు.వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలన్నారు.

**జ్యోతిబాపూలే ఆచరణలను కొనసాగిస్తున్నాం..**

150 యేళ్ల క్రితం జ్యోతి బా పూలే చదువు ఒక్కటే మార్గమని తను చదువుకోవడమే కాకుండా తన సతీమణిని చదివించడం ద్వారా ఆదర్శంగా నిలబడ్డారనీ,150 యేళ్ల క్రితం చనిపోయినా ఈ తరం కూడా ఆదర్శ పురుషుడిగా చేస్తున్నామంటే వారి ఆలోచనలకు అనుగుణంగా మా ప్రభుత్వం వారి ఆలోచనలను కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు. చదవులు ఒక్కటే ఆత్మగౌరవాన్ని, గుర్తింపును ఇస్తూ తలెత్తుకునేలా చేస్తాయన్నారు.కుల నిర్మూలన జరగాలంటే, సామాజిక చైతన్యం కావాలంటే అందరు కలిసి కట్టుగా చదువు కోవడం, జీవించడం ద్వారా సాధ్యం అవుతుందన్నారు.అందుకే ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకువచ్చి విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామన్నారు.నర్సరీ నుంచి బ్రేక్ ఫాస్ట్ తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామనీ,ఈ విద్యా సంవత్సరం నుంచి 2400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌ను అడ్వాన్స్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తున్నట్లుగా తెలిపారు.ఆన్ లైన్‌లో అప్లై చేసుకుంటే నెలలో ఫీజు రీయింబర్స్ మెంట్ విద్యార్థుల ఖాతాల్లో పడుతుందనీ,ఫీజులు కట్టలేదని సర్టిఫికెట్లు ఇవ్వమని ఏ కాలేజీ చెప్పకుండా ముందుగానే ఫీజులు చట?లిస్తాం అని సీఎం స్పష్టం చేశారు.ఇప్పుడు సర్టిఫికెట్ ఉంటే సరిపోదనీ, నర్సరీ నుంచి 12 వ తరగతి వరకు విద్యార్థులకు విద్యతో పాటు స్కిల్స్ నేర్పిస్తున్నాం అన్నారు. స్కిల్స్ ఉంటే ఉపాధి లభిస్తుందనీ, జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో 2 లక్షల వేతనంతో ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నట్లుగా తెలిపారు.తల్లిదండ్రులు ఎలా బాధ్యతతో ఆలోచిస్తారో నేను కూడా అంతే బాధ్యతగా ఆలోచిస్తానని,క్రీడల్లో రాణించి పతకాలు తీసుకువస్తే నగదు, నజరానాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాదన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు దశాబ్దాలు కొట్లాడారు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే.. దేశంలోనే మొదటి సారి ఎస్సీ వర్గీకరణ చేసి సమస్యను పరిష్కరించాం అని తెలిపారు. బీసీ జనగణన చేయడానికి దేశంలో ఎవరూ ధైర్యం చేయలేదని,కానీ మేం బీసీ జనగణనన చేసి బీసీల లెక్క తేల్చాం అని అన్నారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలు కల్పించాలంటే వాళ్ల లెక్క ఉండాలి.. అందుకే కులగణన చేశాం అని స్పష్టం చేశారు.బీసీలు రాజ్యాధికారంలో భాగం అడుగుతారన్న ఉద్దేశంతోనే గొర్రెలు, బర్రెలు పెంచుకోమని చెప్పారని, ఇప్పుడు కూడా చెప్పులు కుట్టుకోవాల్సిందేనా.. ఇప్పుడు కూడా గొర్రెల, బర్రెలు కాసు కోవాల్సిందేనా..ఈ సమాజం చదువుకో వద్దా.. ఐఎఎస్‌లు,ఐపీఎస్ లు, మంత్రులు,ఎమ్మెల్యేలు కావొద్దా.. అందుకే చదవు ఒక్కటే తలరాతలు మారుస్తుంది.. తెలంగాణను మారుస్తుంది.. తెలంగాణను ప్రపంచ పఠంలో పెట్టడానికి చదువే మార్గం అన్నారు.జ్యోతి బా పూలే స్ఫూర్తిని తీసుకుని విద్యార్థులు చట్టసభల్లోకి రావాలి.. డాక్టర్లు,ఇంజనీర్లు కావాలి.. నాణ్యమైన విద్యను అందించే బాధ్యత నాది.. మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా.. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు.. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలి అని పిలుపునిచ్చారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY